




# కరపత్రం

SINCE 2014

మంగళవారం ఫిబ్రవరి 25 2025 | సంపుటి :0 | సంచిక : 134 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు

కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు
ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం
బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి
పోటీకి నిలపడనివారే ఎలా ప్రశ్నిస్తారు : సీఎం రేవంత్‌రెడ్డి



నిజామాబాద్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీవ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు.

పేజీ 2లో

## ఫాంహౌస్‌లో కూర్చుని కేసీఆర్ కుట్రలు: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

2

## తెలంగాణలో మోదీ ఉద్యోగాలు ఇచ్చింది ఇద్దరికే: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణలో 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

2

## బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీలకు

18 శాతం నిధులు కేటాయించాలి: చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్



రాబోయే బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీలకు 18 శాతం నిధులు కేటాయించాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇవాళ (ఫిబ్రవరి 24) మంచిర్యాలలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వివేక్.. సీఎం రేవంత్ మాట ఇచ్చినట్లుగా నేతకాని కార్పోరేషన్, మాల కార్పోరేషన్ లను ఏర్పాటు చేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువతకు 54 వేల ఉద్యోగాలు కల్పించామని ఎమ్మెల్యే వివేక్ తెలిపారు. డిఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ.. మళ్ళీ మరో డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో మరిన్ని ఉద్యోగాలు వస్తాయని అన్నారు.

మంచిర్యాల జిల్లా జైపూర్ లో 850 మెగావాట్ల సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేయబోతున్నామని, దీంతో మంచిర్యాలలో ఉన్న నిరుద్యోగులకు మరో 5 వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని పట్టభద్రులు అందరూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. పేజీ 2లో

## కవిత, కేటీఆర్ ఏ పార్టీకి ఓటేస్తారు..?

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్



# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి
ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష
14నెలల మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు
సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిని కిషన్ రెడ్డి



హైదరాబాద్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రోటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. పేజీ 2లో




## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఏపీలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావు పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో మహమూద్ పేజీ 2లో

## 'మేడిగడ్డ' కుంగిన వ్యవహారం..

కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌పై తీర్పు రిజర్వు



హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు లో విచారణ జరిగింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై ఇరువైపుల వాదనలను ముగించిన ఉన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది. పేజీ 2లో

## మార్కెట్లకు 'బ్లాక్ మండే'..

## రూ.4లక్షల కోట్ల సంపద ఆవిరి

దేశీయ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 200 పాయింట్లకు పైగా కుంగింది.



ముంబయి: దేశీయ మార్కెట్లపై బేర్ పట్టు కొనసాగుతోంది. ట్రంప్ టారిఫ్ భయాల నుంచి సూచీలు కోలుకోవట్లేదు. దీనికితోడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మార్కెట్లను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. ఫలితంగా సోమవారం సెషన్‌లో సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. మార్కెట్లు ఏకంగా 8 నెలల కనిష్ఠాలకు పడిపోగా.. ఈ ఒక్క రోజే దాదాపు రూ.4లక్షల కోట్లకు పైగా మదుపర్ల సంపద ఆవిరైంది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 200 పాయింట్లకు పైగా కుంగింది.

రోజంతా నష్టాలే..

అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో ఈ ఉదయం 74,893 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ .. రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఒక దశలో 900 పాయింట్లకు పైగా దిగజారి 74,387 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది.

తరువాయి పేజీ 2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## నీడలు కాదు, సమవుజ్జీలు

ఆర్. వసుంధరాదేవి, ఆచంట శారదాదేవి, శివరాజు వెంకట సుబ్బ లక్ష్మి, అబ్బూరి ఛాయాదేవి, కె. రామలక్ష్మి %-% వీళ్ళందరి మధ్యా ఒక సామ్యం ఉంది. వారి భర్తల్కెన ఆర్.ఎస్. సుదర్శనం, ఆచంట జానకీ రామ్, బుచ్చిబాబు, అబ్బూరి వరదరాజేశ్వరరావు, ఆరుద్రలకు తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం ఉంది. అయిన ప్పటికీ వాళ్ళు భర్తచాటు భార్యల్లాగా ఉండిపోలేదు. రచయి త్రులుగా మర్రి చెట్ల నీడన కూడా మొలకలెత్తారు. శాఖోపశాఖ లుగా విస్తరించారు. తమకంటూ ఒక అస్తిత్వం సాధించుకున్నారు.

ఆర్. వసుంధరాదేవి కథలుగా అందుబాటులో ఉన్నది నలభ్కై ఎనిమిది కథలు మాత్రమే. కొన్ని రచనలకు ఏకబిగిన చదివించే లక్షణం ఉంటుంది. కానీ ఈ నలభ్కై ఎనిమిది కథలను మాత్రం ఏకబిగిన చదవలేం. ఒక్కో కథ పూర్తవగానే మనసు ఏదో తెలీని భారంతో నిండిపోతుంది. సాంద్రతతో బరువెక్కిన లోత్కెన పదాలు, వాక్యాలు, ఆ బరువునీ, దిగులునీ మన గుండె లోతుల్లోకి ప్రతిష్టి స్తాయి. చదువుతున్నంతసేపూ మనకే తెలియని ఒక నిర్వేదంలో చిక్కుకుపోయి ఊపిరాడనివ్వని గాఢమైన అనుభూతికి లోనవుతాం. ఒక పక్క అమృతం, ఒక పక్క హాలాహలంగా ఆలోచన రెండు రెండుగా విడిపోతుంటుంది. “ఈ మానవజాతి ఎదుటి మనిషితోనూ, అతని సుఖదుఃఖాలతోనూ, కష్టనిష్టూరాలతోనూ సంబంధం కోల్పో వడాన రోగగ్రస్థమై పోతున్నది. మానవజాతిని ఏడ్చే నవ్వే మను షులుగా, ఎదుటివాళ్ళను అర్థంచేసుకునే వాళ్ళుగా ఉండనీ స్వామీ” (పెంజీకటికవ్వల) లాంటి వాక్యాలు, పదబంధాలు ఆర్. వసుంధరా దేవి ప్రతిభకు, భావ వ్యక్తీకరణకు నిదర్శనం. శారదాదేవి కథల్ని కథలనే దానికన్నా ఆలోచనా శకలాలు అనవచ్చు. ఒక విషయం గురించి ఆలోచన ప్రారంభమై క్రమంగా విస్తరించి చివరికి కథగా మారిపోతుంది. అందుకే కె. రామలక్ష్మి శారదాదేవి కథల్ని ‘లౌడ్ థింకింగ్’ అంటారు.

ఆచంట శారదాదేవి కథలు ఎక్కడో ఆకాశం లోంచి ఊడిపడ్డట్టు ఉండవు. దిగజారిపోతున్న మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు, న్కెతిక విలువలు సమాజపు పోకడలు %-% వీటి చుట్టూ కథలు నడుస్తుంటాయి. ఎక్కడో సముద్ర గర్భంలో మొదల్కెన అల తన ప్రయాణం మొదలుపెట్టి ఉవ్వెత్తున కెరటంలా ఎగసిపడి తీరంచేరడం ఎంత సహజంగా క్రమబద్ధంగా జరిగి పోతుందో శారదాదేవి కథ ఎత్తుగడ, నడక అంతే సహజంగా జరిగిపోతుంది. సమస్యలు వస్తుంటాయి. పోతుంటాయి. కానీ జీవితం మాత్రం అలాగే ఉంటుంది. జీవన క్రమంలో ఎదురైన సమస్యలను ఓర్పుతో నేర్పుతో పరిష్కరించుకోవడంలోనే మనిషి ప్రతిభ దాగుంటుంది అనే భావన అనేక కథల్లో అంతర్లీనంగా ప్రవహిస్తుంటుంది. ‘కారుమబ్బులు’, ‘ఇరుగూ పొరుగూ’, ‘ప్రేమ%-%పెళ్ళి’, ‘పగడాలు’, ‘పారిపోయిన చిలక’, ‘నిద్రలేని రాత్రి’, ‘తెల్లార్తే ముహూర్తం’ లాంటి కథలన్నీ ఏ కథకు ఆ కథ ఒక ఆణిముత్యం.

శివరాజు వెంకట సుబ్బలక్ష్మి దాదాపు యాభ్కై కథల వరకూ రాశారు. మొదట మొదట తనకు కథలు రాయడం అంత అల వాటు లేదని, బుచ్చిబాబు గారి కోసం ఇంటికి వచ్చే స్నేహితులు, అతిథులు ‘మీరేం చేస్తుంటారు’ అని అడుగుతుండడంతో చిన్నగా కథలు రాయడం ప్రారంభించానని చెప్పే శివరాజు వెంకట సుబ్బ లక్ష్మి మంచి చిత్రకారిణి కూడా. సుబ్బలక్ష్మిగారి కథలన్నీ ఒక స్త్రీ హృదయంలోంచి వచ్చే కథలు. స్త్రీలు మాత్రమే రాయగలిగిన కథలు. పురుషుడు ఎంత ప్రతిభావంతుడ్కెనా స్త్రీ స్వభావాన్ని తనకు అర్థమైన రీతి లోనే ఆవిష్కరించగలడు. ఒక స్త్రీ మాత్రమే మరొక స్త్రీ నిగూఢమైన అంతరంగ లోతుల్ని వెదికి పట్టుకోగలదు. ఆ రకంగా శివరాజు సుబ్బలక్ష్మి కథలు మధ్యతరగతి స్త్రీల మనో విశ్లేషణ కథలని చెప్పుకోవచ్చు. ‘అదృష్టరేఖ’, ‘నీలంగాటు అయ్య గారు’, ‘తీర్పు’, ‘కావ్య సుందరి కథ’, ‘ఒడ్డుకు చేరిన కెరటం’, ‘మనో వ్యాధికి మందుంది’, ‘శివరాజు సుబ్బలక్ష్మి కథలు’ లాంటి ఆమె నవలలు, కథల్లోని పాత్రలన్నీ సమస్యల్ని సహనంతో ఎదుర్కొం టాయి తప్ప ఆత్మహత్య పరిష్కారం అనే దిశగా పయనించవు. అబ్బూరి ఛాయాదేవి అబ్బూరి వరదరాజేశ్వరరావు ఛాయ, ప్రచ్ఛాయ కాకుండా అబ్బూరి ఛాయాదేవిగా స్వయంసిద్ధ రచయిత్రి. ఛాయాదేవిపై చలం, జిడ్డు కృష్ణమూర్తి ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే ఎంతో సంక్లిష్టమైన జిడ్డు కృష్ణమూర్తి రచనల్ని కూడా ఆమె ఎంతో ప్రతిభావంతంగా, మూలంలోని అర్థం, భావం ఏ మాత్రం చెడకుండా అచ్చతెలుగులో అను వాదం చేసి విమర్శకుల ప్రశంసలు సైతం అందుకు న్నారు. ‘తన మార్గం’ అనే కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న అబ్బూరి ఛాయాదేవి మధ్య తరగతి కుటుంబాలలోని స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు, పురుషాధిక్య సమాజంలో అడుగడుగునా స్త్రీలు ఎదుర్కొనే వివక్ష ప్రధానంగా కథలు రాయడమే కాకుండా ఆ అనాచారాలన్నిటినీ ధ్కైర్యంగా ప్రశ్నించాలని అంటారు. ఆడపిల్లల పెంపకం లోనూ, మగపిల్లల పెంపకంలోనూ వివక్ష చూపిస్తూ వివాహం అయిన తర్వాత బోన్సాయి మొక్కలానే స్త్రీల రెక్కల్ని కూడా కత్తిరించి ‘భార్య’ అనే బిరుదు తగిలించి ఆమెను కూడా బోన్సాయి మొక్కలా తయారు చేయడాన్ని తప్పు పడతారు ఛాయాదేవి (‘బోన్సాయి బ్రతుకు’). తండ్రి అంటే భయం తప్ప తండ్రి ప్రేమ, ఆత్మీయ స్పర్శ తెలియని కూతురి వేదనీబీ భర్తల ఆధిపత్యం కింద నలిగిపోయే భార్యల అంతర్మథనాన్నీ... ఇలా ప్రశ్నించడానికి అవకాశం వచ్చిన ఏ సందర్భాన్నీ ప్రశ్నించకుండా వదిలిపెట్టరు ఛాయాదేవి. ‘తెలుగు స్వతంత్ర’లో సబ్ ఎడిటర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన కె. రామలక్ష్మి ఆరుద్ర సతీమణి గానే కాకుండా కె. రామలక్ష్మిగానే సుప్రసిద్ధులు. తొంభ్కై రెండేళ్ళ జీవితంలో రామలక్ష్మి ‘మెరుపు తీగె’, ‘అవతలి గట్టు’, ‘ఆంధ్రనాయకుడు’, ‘మానని గాయం’, ‘నా కూతురు ఫెమినిస్ట్’ తదితర నవలలుబీ ‘ఎ సర్టిఫికెట్’, ‘అందుకో ఈ ప్రేమలేఖ’, ‘అందమైన పొరుగు’, ‘అద్దం’, ‘అదెక్కడ’ లాంటి అసం ఖ్యాక కథలతో తెలుగు సాహితీ ప్రపంచంలో శాశ్వతంగా స్థానం సంపాదించుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్

మొదటిపేజీ తరువాయి

అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది.

ముఖ్యమైన తేదీలు

ఎన్నికల నోటిఫికేషన్ జారీ: మార్చి 3

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం: మార్చి 10

నామినేషన్ల పరిశీలన: మార్చి 11

నామినేషన్ల ఉపసంహరణ: మార్చి 13

పోలింగ్: మార్చి 20 (ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు)

ఓట్ల లెక్కింపు: మార్చి 20 (పోలింగ్ ముగిసిన తర్వాత సాయంత్రం 5 గంటల నుంచి)

# ఫాంహౌస్‌లో కూర్చుని కేసీఆర్ కుట్రలు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్ , ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు.

### ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం

“కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు.. ఇక ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్‌లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదు. మా ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశాం.

### నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్‌కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చాం. పారా అథ్లెట్, వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటి స్థలం, రూ.25లక్షలు ఇచ్చాం.

### కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ

26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేశాం. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం.

### భారాస ఎందుకు పోటీ చేయడం లేదు?

భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందాలు కుదిరాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస ఎందుకు పోటీ చేయడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌ను భాజపా కాపాడుతోంది. ఆ కేసును అడ్డుపెట్టుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస మద్దతు తీసుకుంటోంది. భాజపాకు మద్దతు ఇవ్వకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ తప్పదని వారిని బెదిరించారు. అమెరికాకు పారిపోయిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును కేంద్రం ఎందుకు రప్పించడం లేదు? రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని కేంద్రాన్ని కోరితే ఎందుకు పక్కన పెట్టారు? ఈ-కార్ రేసింగ్ కేసులో ఈడీ అధికారులు కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?” అని రేవంత్ ప్రశ్నించారు.

# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి

కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..’ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్దంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు. ఇది కాకుండా.. ఏప్రిల్, మే నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని మీరు కాలేజీ యాజమాన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీ గట్టెక్కడానికే.. మీరు ఇలాంటి చర్యలకు పూనుకోవడం ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం శోభను ఇవ్వదని గుర్తుంచుకోవాలి. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖతీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.’ అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# ‘మేడిగడ్డ’ కుంగిన వ్యవహారం.. కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌పై తీర్పు రిజర్వు

మొదటిపేజీ తరువాయి

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారణకు స్వీకరిస్తూ జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసులు జారీ చేసింది. జిల్లా కోర్టుకు పరిధి లేకుండా ఉత్తర్వులు జారీ చేసిందంటూ వారిద్దరూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఇటీవల ఫిర్యాదుదారు రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. ఫిర్యాదుదారు మృతి చెందితే పిటిషన్‌కు విచారణార్హత ఏ విధంగా ఉంటుందని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతిచెందినా పిటిషన్‌ను విచారించవచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కోర్టు పరిధిలేకుండా ఉత్తర్వులు జారీ చేసిందని కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది.

## ఫాంహౌస్‌లో కూర్చుని కేసీఆర్ కుట్రలు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. ‘బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని మహేష్ కుమార్ కోరారు.

## తెలంగాణలో మోదీ ఉద్యోగాలు ఇచ్చింది ఇద్దరికే: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మంచిర్యాల: తెలంగాణలో 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక 55వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాలలో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు.

“11 ఏళ్ల మోదీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారు? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు? 2014, 2019 ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పారు. ఆ లెక్కన 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణలో రెండు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఒకటి కిషన్‌రెడ్డికి.. మరొకటి బండి సంజయ్‌కు. వీరికి కాకుండా ఇంకెవరికైనా ఇచ్చారా? ఇన్ని వేలమందికి ఉద్యోగాలు ఇవ్వని భాజపాకు ఓటు అడిగే హక్కు ఎక్కడిది?

మా ప్రభుత్వం వచ్చాక మొత్తం 55,163 మందికి ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు టెట్ నిర్వహించాం. 11 వేల మంది టీచర్ల నియామకం చేపట్టాం. పోలీసుశాఖలో 15 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. 6వేలకు పైగా పారామెడికల్ సిబ్బందిని నియమించాం. నేను చెప్పింది అబద్ధమైతే మాకు ఓటు వేయొద్దు. నిజమని నమ్మితే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించండి వాళ్లని దేశానికి రప్పించండి.. మేమేం చేయాలో అది చేస్తాంఁగొర్రెల స్కామ్, ఫార్ములా ఈ-రేసు కేసులు పెడితే.. పేపర్లన్నింటినీ ఈడీ తీసుకెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో భాజపా గెలిచింది. ఆ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు భారత్‌కు రప్పించడం లేదు? వాళ్లని మన దేశానికి రప్పించండి.. ట్యాపింగ్ కేసులో ఏం చేయాలో మేం అది చేస్తాం. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అడ్డంగా పడుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఈటల కలిసి రాష్ట్రం అభివృద్ధి కాకుండా కుట్రలు చేస్తున్నారు. హైటెక్ సిటీ కట్టింది మేమే. ఫ్యూచర్ సిటీ కట్టేది కూడా మేమే” అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## కవిత, కేటీఆర్ ఏ పార్టీకి ఓటేస్తారు..?

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

మంచిర్యాల: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కవిత, కేటీఆర్ ఏ పార్టీకి ఓటేస్తారని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీ రహస్య ఎజెండా ఏంటని, వీళ్ల కుట్రలు సమాజం గమనించాలని పట్టభద్రులకు సీఎం సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్?కు అభ్యర్థులే లేరని.. కానీ కాంగ్రెస్?ను ఓడించాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంచిర్యాలలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదని, ఏ పార్టీ మేలో పట్టభద్రులు ఆలోచించాలని సీఎం సూచించారు.

బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేయమని చెబుతున్నారని, అసలు బీఆర్ఎస్ ఏ పార్టీకి మద్దతిస్తుందని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎలా గెలిచిందని, బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి పడలేదా అని సీఎం ప్రశ్నించారు. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు కేంద్రం నుంచి తెచ్చింది ఏంటని, ఢిల్లీలో రెండు పార్టీల మధ్య ఏ ఒప్పందం జరిగిందని రేవంత్ రెడ్డి నిలదీశారు.

# ప్రజలు పట్టించుకోని వామ పక్షుల గోల

# ప్రపంచం దృష్టిని భారత్ వైపు తిప్పిన కుంభమేళ

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

**- హిందూ విశ్వాసాలను కించపరిచిన విరోధులు**
**- జాగృతమైన సనాతన శక్తి**

45 రోజుల క్రితం ప్రారంభమైన ప్రయాగ కుంభమేళ 144 సం.ల పూర్ణ కుంభ పర్వం.ప్రతి 12 సం.లకు ఒకసారి పుష్కర కుంభం వస్తుంది. ఇలా 12 పుష్కర కుంభలు పూర్తయితే వచ్చేది పూర్ణకుంభం.ముస్లిం మొఘలాయిల, క్రైస్తవ ఆంగ్లేయుల పాలనలో హైందవ ధర్మం పై అంతులేని హింస,అణచివేత జరిగింది.పాలకుల నిరంకుశ శక్తిని ఎదిరిస్తూ, సనాతన హిందూ జాతి తన సత్య ధర్మ విలువలను కాపాడుకుంటూ వచ్చింది.

ఆ ముస్లిం,క్రైస్తవ దమననీతికి లొంగిన వారు భారత విరోధ భావాలకు లోనైన బానిస జీవులుగా మారారు.ముస్లిం,క్రైస్తవ కుట్రలు ఎప్పుడూ ఒకేలా ఉన్నాయి.వారు ఈ ధర్మానికి శత్రువులు అని స్పష్టం. కానీ తమను తాము ఆధునికులుగా,ప్రగతి శీల వాదులుగా భావించి జీవిస్తున్న పరాన్న జీవులు ఒక వర్గంగా తయారయ్యారు.వీరు మన ధర్మానికి దేశానికి శత్రువులు. వీరు చదలు పురుగుల లాంటి వారు.వీరంతా ఒక "ఎకో సిస్టం" గా తయారయ్యి హైందవ విశ్వాసాలను విమర్శించడం ఫ్యాషన్ గా మార్చుకున్నారు.ఇలాంటి వారికందరికీ విదేశీ సిద్ధాంతమైన కమ్యూనిజం ఒక వేదికగా మారింది, ఒక ఆశ్రయంగా మారింది.దానికి తోడు మతం మారిన వారు అంబేద్కర్ పేరు చెప్పుకుని " సూడో అంబేద్కరిస్టులుగా " ఒక అవతారమెత్తి అశాస్త్రీయ ధోరణులు వ్యాప్తి చేస్తూ వచ్చారు.

## - సత్యం నాశనం లేనిది.. సనాతన ధర్మం సత్యం

భారత స్వాతంత్రం తర్వాత ఈ భారత వ్యతిరేక శక్తులు సనాతన హైందవంపై సైలెంట్ గా దాడి చేస్తూ వచ్చాయి.వెయ్యేళ్ళ పోరాటంలో అలసి పోయి ఉన్న హిందువులు కేవలం సత్యం పై ఉన్న విశ్వాసంతో అన్నీ భరించారు.

## - ఈ కుంభమేళ తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది

నిన్నటి వరకు 60 కోట్ల మంది ప్రయాగలో కుంభ స్నానాలు ఆచరించారు.ఈ సంఖ్య శివరాత్రి తో పూర్తయ్యే కుంభమేళ తర్వాత ఖచ్చితమైన సంఖ్య వెలువడుతుంది.ఈ కుంభమేళాతో నీళ్ళు కలుషితమవుతాయని ఒకసారి.ఈ కుంభమేళా తో ప్రభుత్వ డబ్బు నాశనమవుతుంది అని ఒకసారి.ఈ కుంభంతో రోగాలు ప్రభలుతాయని ఒకసారి.కుంభమేళా స్నానం ఒక మూఢ విశ్వాసమని ఒకసారి.ఇలా వామపక్ష కాకులు పవిత్ర విశ్వాసాన్ని కించపరిచారు.ఈ కుళ్ళు ప్రచారాన్ని హిందువులు ఎక్కడికక్కడ ఎదుర్కొన్నారు.ముస్లింలు నమాజ్ సమయంలో కాళ్ళు చేతులు కడుక్కొని,నోటిలో నీళ్ళు పోసుకుని పుక్కిలించి, మళ్ళీ అవే నీళ్లను తాగే "వజూ" పేరిట చేస్తున్న అనాగరిక వీడియోలు పోస్టు చేస్తే ఈ కాకులు నోరు మూసుకున్నాయి.ఈ వజూ మురికి పవిత్ర జలాలా? అంటూ హిందువులు కసిగా పోస్టులతో విజృంభించారు.క్రైస్తవ వ్యాపార పాస్టర్లు మూఢ నమ్మకాలను, స్వస్థత పేరుతో చేస్తున్న వింత ప్రవర్తనల వీడియోలు ధీటుగా పోస్టులు పెడితే ఈ శక్తులన్నీ నోరు మూసుకున్నాయి.

## - అన్ని దారులు ప్రయాగ వైపే

ఈ కుంభమేళ షాహీ స్నానంతో మొదలయ్యింది.ఇక్కడి నుంచి వచ్చారో ఎక్కడికి వెళ్ళారో తెలియని నాగ సాధువులు,అఘోరీలు,మఠాధిపతులు,పీఠాధిపతులు,సర్వ సంగ పరిత్యాగులు,సన్యాసులు, దివ్యశక్తులు కలిగిన యోగులు,సామాన్య హిందువులు పాల్గొన్న ఈ కుంభ విశేషాలు వర్ణించ తరం కాదు.చిన్నా పెద్దా, ముసలి ముతక, ఆడా మగా, పిల్లలు, దివ్యాంగులు ప్రయాగ వైపు కదలిన తీరు అద్భుతం.ఎవరికి తోచిన విధంగా వారు, ప్రయాగకు కదలి వస్తున్న దృశ్యాలు చూడడం ఒక అదృష్టం.ప్రయాగలో ఎక్కడ చూసినా జనమే జనం. ఇది ఒక జన సునామీ.ప్రపంచం ఎప్పుడూ చూడని జన సమ్మేళనం.60 కోట్లకు పైగా సనాతన హిందువులు ప్రయాగలో కుంభ స్నానాలు చేసి తృప్తిగా తిరిగి వెళుతున్న వారిని చూసి మనస్సు పులకరించింది.

## - ఇది డబ్బు దుర్వినియోగమా ?

ముమ్మాటికీ కాదు. ఇది ఆర్థిక సృష్టికి కేంద్రం.ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం 6 వేల కోట్ల రూపాయల


ఖచ్చితంగా తెలియని వందేళ్ల క్రితం ఫోటో

పైగా ఖర్చు చేసింది.ఈ డబ్బులన్నీ మేళాలో ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు కిరాయ క్రింద చెల్లించారు.ఈ కుంభమేళాలో పెద్ద పెద్ద స్థలాలు కిరాయకు తీసుకుని వ్యాపారం చేసుకున్న వారు కోట్లకు కోట్లు ప్రభుత్వానికి చెల్లించారు.హజ్ యాత్రకు కోట్లకు కోట్లు,జెరూసలేం యాత్రకు కోట్లకు కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వానికి ఏమి లాభం?కానీ మన దేశంలో జరుగుతున్న మేళాలు యాత్రలతో ప్రజలకు ఉపాధి,ఆదాయం లభిస్తున్నది.ప్రభుత్వానికి ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా లక్షల కోట్ల ఆదాయం సమ కూరుతున్నది.దేశ జిడిపి పెరుగుతున్నది.మామూలు చిన్న కొట్టుకు రోజుకు 25 వేల కిరాయ చెల్లించిన వారిని నేను కలిశాను. కుంభ పూర్తయ్యే సరికి దాదాపు 12 లక్షల రూపాయలు చెల్లించడం వల్ల నష్టం రాదా? అని అడిగితే, "నహీ సాహెబ్ శివ్ కీ కృపా సే అచ్ఛా కమాయి మిల్ రహా హై సాహెబ్" అని హిందీలో బదులిచ్చారు. ఒక్కొక్క చిన్న కొట్టు రోజుకు లక్షల వ్యాపారం చెయ్యడం చూసాము. ఇలా వేల లక్షల దుకాణాల ద్వారా ఎంత ఆదాయం సమకూరింది అనేది యూపీ ప్రభుత్వం వెల్లడిస్తుంది.


23 ఫిబ్రవరి 2025 రోజున మా పుణ్య స్నానం ఫోటో

## - ఖర్చుకు వెనకాడని భక్తులు

ప్రయాగలో వసతి ఒక పోరాటం. హెూటళ్ళు లాడ్జీలు దొరకడం లేదు. తమ ఇండ్లను రోజుకు వేల రూపాయలకు అద్దెకు ఇచ్చి లక్షల్లో డబ్బు సంపాదించుకుంటున్న వారు ఆనందంతో ఉండడం మేము చూసాము.ప్రయాగలో స్థానికులు యాత్రీకుల పట్ల ప్రదర్శిస్తున్న ఆదరణ గౌరవం ఏకాత్మ భావనను ఉదాహరణ. మీరు మా అతిథులు మీకు ఏమి కావాలి అంటూ మన ప్రశ్నలకు బదులిస్తున్న తీరుతో ఇది మా ఊరే,వీళ్లంతా మా వాళ్ళే అనే,ఇది మా ఊరే అనిపించింది.

## - మా బస ఒక అదృష్టం

మా అబ్బాయికి తెలిసిన తన మిత్రుడు శ్రీ ఆదిత్య కుమార్ పాఠక్ ద్వారా వారింటిలో అద్భుతమైన బస దొరికింది. ఈ ఇల్లు ఆల్ ఇండియా రైల్వే ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు "శ్రీ అశోక్ కుమార్ పాఠక్" కు
చెందినది.డబ్బు లేని వారు రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ సేద తీరుతూ త్రివేణీ మాత నీటిలో స్నానాలు చేసి తరిస్తున్నారు.

## - ఈ కుంభమేళాతో అద్భుత ఆర్థిక వికాసం

మేము చూసిన అద్భుతాలు అనేకం.టాక్సీలు,రిక్షాలు, పెట్రోల్ డీజిల్ తో పాటు ఎలక్ట్రానిక్ ఆటో రిక్షాలు డబ్బు సంపాదనతో ఆనందంగా ఉండడం మేము చూసాము.డబ్బున్న వాళ్ళు కార్లు,బస్సులు,విమానాల్లో వస్తుంటే పేదలు కాలినడకన కిలోమీటర్లకు కిలో మీటర్లు నడచి వస్తున్న శ్రమ చూస్తుంటే ఒక అవ్యక్త భావన మమ్మల్ని ఆవహించింది.

## - ఈ జన సునామీలో మాకు తెలియకుండానే మున్ముందుకు సాగుతూ పోయాము

నదిలో త్రివేణీ సంగమ స్థలానికి పోవాలంటే పడవలు మాత్రమే ఆధారం.మామూలు సమయాల్లో చేపలు పట్టుకుని పొట్ట పోసుకునే వారు. ప్రయాగ లోని ప్రముఖ "బోట్స్ క్లబ్" వద్ద వేల కొద్దీ పడవలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.చేతి తెడ్డు తో పడవ నడిపే వారు మనిషికి మినిమం 15 వందల రూపాయలు తీసుకుంటున్నారు.ఒక పడవలో 10 మంది కంటే తక్కువ యాత్రీకులుండరు.కొందరు యాత్రీకులు 2 వేలు ఇచ్చి మరీ పడవలో వెళ్లడం ఒక ఔదార్యం.ఒక ట్రిప్ కు 15, 20 వేల రూపాయల ఆదాయంతో, రోజుకు మినిమం 3 నుండి 4 ట్రిప్ లు వేస్తూ కష్టపడడం, ఆ కష్టానికి మించి లభిస్తున్న ఆదాయం తో వారు గంగమ్మకు కృతజ్ఞతలు చూపడం ఒక


23 ఫిబ్రవరి 2025 రోజున తీసిన ఫోటో

అలౌకిక భావ వ్యక్తీకరణ. 45 రోజుల ఆదాయం 25 నుండి 30 లక్షలు దాటుతున్నదని పడవ నడిపే శ్రామికులు మాతో చెప్పడం మధురంగా వినిపించింది.ఈ చేతి పడవలతో పాటు మోటారు బోట్లు, స్పీడ్ బోట్లు కూడా నదిలో విహరిస్తున్న దృశ్యాలు చూడడం ఒక ఆనందం.ప్రజల రవాణా కొరకు స్థానికులు తమ ద్విచక్ర వాహనాలను అంటే మోటార్ సైకిళ్లను కూడా కిరాయికి తిప్పడం మేము కొత్తగా ప్రయాగలోనే చూసాము.

## - మత బేధం లేని ప్రయాగ కుంభమేళ

మేము ఎయిర్ పోర్ట్ నుండి మా బసకు, మళ్ళీ తిరుగు ప్రయాణంలో కూడా వాడిన టాక్సీ యజమాని కం డ్రైవర్ ఒక ముస్లిం. అతని పేరు సోనూ ఉరఫ్ ఇర్ఫాన్ అహ్మద్.

ఈ జన హెూరులో ప్రయాగ నగరంలో కార్లు ఆటోలు తిప్పడం నిషేధం. అందుకే ఈ బైకులు నడుపుతూ ఆదాయాన్ని సమకూర్చుంటున్నారిక్కడి ప్రజలు.ఏ మతమూ కులమూ లేని మానవ సంగమం ఇది.రాత్రి రెండు గంటల నుండి ఉదయం 4 గంటల సమయంలో అంటే జనం తిరగడం తక్కువగా ఉండే రెండు గంటలు మాత్రమే ప్రయాగ సంగమ స్థలానికి 4 కిలో మీటర్ల దూరం వరకు మాత్రమే వాహనాలకు అనుమతి ఇచ్చారు.ఇక దినమంతా కాలి నడక మాత్రమే.స్థానికులు మోటార్ సైకిళ్ళు కిరాయకు తిప్పుతూ యాత్రీకులకు సేవలు అందిస్తున్నారు.కేవలం 3 కిలోమీటర్ల దూరానికి ఒక మనిషికి కనీసం 500 రూపాయలు తీసుకుంటున్నారు.ఆ బైకులు కూడా అవసరానికి సరిపోక ఒక బైకును ఇద్దరు ముగ్గురు ఉపయోగించుకుంటున్నారు.ఎందరు బైక్ ఎక్కినా 5 వందల రూపాయల చొప్పున చెల్లించాల్సిందే.రాత్రి పగలు లేకుండా ఇలా ఒక బైక్ రోజుకు 15 ట్రిప్ లు నడుపుతున్నారు.మేము రెండు బైకులతో కుంభ నగరం తిరిగాము.మా బైకులు నడిపిన ఇద్దరు కూడా చదువుకుంటున్న ముస్లిం యువకులు. వారి పేర్లు అజ్గర్ అన్సారీ, ముస్తాక్.ఒకరు మర్చంట్ నేవీ విద్యార్థి,మరొకరు గల్ఫ్ ఖతార్ లో పని చేసుకుంటున్న వారు.వారు గౌరవంగా మాకు వారి సేవలు అందించడం మాటలకందని మరువలేని అనుభవం.ముస్లింలు కూడా పూర్తిగా ఈ కుంభమేళాతో మమేకమయ్యారు.
కేవలం మతోన్మాద రాజకీయ సెక్యులర్ మూకలు మాత్రమే ఈ కలయికపై ఏడ్చారు.

## - ప్రయాగ మహా కుంభమేళ, యుగ అద్భుతం

మేము ఎన్నో యాత్రలు చేసాము,పర్యటనలు చేసాము.20 లక్షల మందికి మించి పాల్గొన్న సభలు చూసాము. కానీ ఇది ఇది లక్షలు కాదు. కోట్ల జనం పాల్గొన్న కుంభం. 60 కోట్ల ప్రజల పైబడి జరిగిన అద్భుత సంగమం. అపూర్వ సమ్మేలనం.ప్రపంచ చరిత్రలో కనీ వినీ ఎరుగని మానవ సమ్మేళనం.ప్రపంచమంతా సంభ్రమాశ్చర్యాలతో భారత్ వైపు చూసింది.

## - అపశ్రుతి, నేరాలు లేని అద్భుత వేడుక కుంభమేళ

ఇంత పెద్ద ఈవెంట్ ఎంతో ప్రశాంతంగా,ఎంతో క్రమశిక్షణతో సాగడం ఈ సనాతన ధర్మ విశిష్టత.ఎవరెన్ని కారు కూతలు కూసినా, అపశకున పక్షులు ఎంత అరచినా, నక్షత్రకులు పెదవి విరిచినా సనాతన హిందువుల అకుంఠిత దీక్ష విశ్వాసాలు మౌనంగా ఈ కుట్రలను సమాధి చేసాయి.

## - ఇన్ని కోట్ల మంది రాలేదని ఇప్పుడు కొత్త రాగం పాడుతున్న అసహన వాదులు

ఎన్ని విమర్శలు చేసినా, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా భారత దేశ వ్యాప్తంగా హిందువులే కాకుండా, ప్రపంచ ప్రజలు కూడా ఈ కుంభమేళా స్నానాలతో అలౌకిక ఆనందంతో పులకరించడం మనం చూస్తున్నాము.నిన్న మేము తిరుగు ప్రయాణంలో ఉగాండా నుండి వచ్చిన యాత్రికులతో మాట్లాడాము.

దాదాపు 20 మంది ఒక బృందంగా వచ్చి వెళుతూ ఒక ప్రశాంత ప్రసన్న వదనంతో మాతో పయనించడం మేము చూసి తన్మయ భావన పొందాము. ఆ ఉగాండా వాసులు కూడా భారతీయ భావనను,వసుధైక కుటుంబం భావనను ఆస్వాదించారు. వారి కళ్లల్లో విశాల కుటుంబంతో మమేకమైన తృప్తి చూసిన మా ఆనందం కూడా వ్యక్తం చెయ్యడం వీలుకానిది.

## - సనాతన ధర్మ మౌనం ఎంత బలమైనది !

ఈ కుంభమేళ శాస్త్రీయత ఒక చర్చానీయాంశం.

ఈ వ్యాసం ఆ చర్చకు సరిపోదు.కానీ కుంభమేళ ఒక సంపూర్ణ శాస్త్రీయ ఆచరణ.లౌకిక అలౌకిక భావ వ్యక్తీకరణకు ఒక ఉదాహరణ.కుంభమేళ భౌతిక విషయ సాధన ప్రతీక.ఈ కమ్యూనిస్టు, క్రైస్తవ,ఇస్లాం విశ్వాసాలకు అతీతమైన ఆచరణ.హిమాలయ గిరుల నుండి జాలు వారుతున్న గంగా యమున,సరస్వతీ నదుల ప్రవాహం, ఎన్నో మినరల్స్, ఔషధీయ గుణాలతో కలిసి పారుతున్న నిరంతర వాహిని.ప్రపంచంలో పెద్దవైన నైలు నది,అమెజాన్ నదికి లేని భౌగోళిక అంతరిక్ష విశిష్టత మన పుష్కరాలకు మాత్రమే ఉన్నది.ఈ భూమిలో పుట్టి ప్రవహించే ప్రతి ఏరును, నదిని గంగమ్మ తల్లి అంటూ పిలుచుకుంటాము.ఇది నీటికి భారతీయుడు సమర్పించే భక్తీ గౌరవం.సకల మానవ కోటి ప్రాణాధారమైన నీటిని మనం మన అవసరాలకు వాడుకుంటాము. అలాగే ఈ నీటిని ప్రాణాధారంగామార్చుకుని నిజ గౌరవం వ్యక్తం చేస్తాము.

## - నదులు సంస్కృతీ కేంద్రాలు

భౌతిక వాదులకు అందని ఆధ్యాత్మిక, అలౌకిక భావన మన భారత దేశ విశిష్టత.సెమిటిక్ భావాల సృష్టి ఈ భౌతిక వాదం హీబ్రూ అరబ్బు భాషల నుండి, జెరూసలేం కేంద్రంగా పుట్టిన మతాలు యూదు క్రైస్తవ ఇస్లాం మతాలు. యూదులు పక్కా భౌతిక వాదులు. మార్క్స్ పుట్టక ముందే యూదులు భౌతిక వాదులు. మార్క్స్ కూడా యూదు మతస్తుడే. ఆ యూదు మత మూలాలు కలిగిన మార్క్స్ ప్రవచించిన అసంపూర్ణ సిద్ధాంతం ఒక ప్రతిపాదన మాత్రమే.బైబిల్,ఖురాన్,కమ్యూనిజం మాత్రమే నిజమని నమ్మే మూఢత్వం వీరిది.ఇటువంటి వారికి సనాతన హైందవం అర్థం కాదు.వీరికి అర్థం కాకున్నా పర్వాలేదు.కాల చక్రంలో ఇటువంటి సిద్ధాంతాలు ఎన్నో పుట్టి గిట్టాయి.అనంత కాల గమనం తెలియని వారు ఎన్ని కూతలు కూసినా సరే.నిజం నిప్పు లాంటిది. ఆ నిజం సత్యం.సత్యమేవ జయతే.. సత్యం జయిస్తుంది.జయించి తీరుతుంది.కౌరవ సేన ఎంత పెద్దదైనా, పాండవుల చేతిలో ఓడిపోయింది. కురుక్షేత్రంను ధర్మ క్షేత్రంగా మార్చిన శ్రీ కృష్ణుని రాజనీతితో అధర్మం సమూలంగా నాశనమైంది.ధర్మం అధర్మం నిరంతరం సంఘర్శిస్తూనే ఉంటాయి. భారత జాతి లో ఇప్పుడు రాముని పరాక్రమం,కృష్ణుని రాజనీతి మళ్ళీ తొణికిసలాడుతున్నది.హిందూ సింహం మేల్కొన్నది.ఈ అసహన వాదులను మౌనంగా కాలరాచే కళను హైందవం మళ్ళీ ఆచరిస్తున్నది.

## - ఎవరు సనాతన హైందవ విరోధులు

ఇస్లాం క్రైస్తవం జన్మతః హిందూ విరోధులన్న విషయం చారిత్రక సత్యం.వీళ్లతో ఏ ప్రమాదం లేదు. ఎందుకంటే వీళ్లతో ఎలా వ్యవహరించాలో ఈ దేశానికి తెలుసు.అసలు ప్రమాదం కమ్యూనిస్టులు. కమ్యూనిస్టు మతం పుచ్చుకున్న కమ్యూనిస్టులు.మతం మారిన వారికంటే కూడా వీళ్ళు ప్రమాదం.హిందువులుగా ఉంటూ హిందూ వ్యతిరేక భావజాలం వల్లించే వీళ్ళ బండారం కూడా భారతీయులకు,సనాతన హిందువులకు తెలిసింది.

**- ప్రయాగ్ రాజ్ కుంభమేళ చాలా సైలెంట్ గా భారత జాతిలో చైతన్యం పెంచింది**

**- కష్ట సుఖాల రంగుల రాట్నం ఒక రౌండ్ తిరిగింది**

**విశ్వ జనీన సనాతన హైందవ గుబాళింపులు ప్రపంచం మళ్ళీ ఆస్వాదిస్తున్నది.మహా కుంభమేళ మాకు ఆ విషయం చూపించింది.ప్రయాగ సాక్ష్యమిచ్చింది.ఈ విశ్వ రహస్యాన్ని దర్శిన మేము పునరుత్తేజం తో తిరిగి వచ్చాము. జై ప్రయాగ..జై భారత్**


# దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్లో సైన్స్ ఫేర్

# ప్రారంభించిన ప్రిన్సిపాల్ రంజని సతీష్

సిటీ డెస్క్, కరపత్రం

స్కూళ్లు,కాలేజీలు,ఇంజనీరింగ్ కాలేజీ లు నడుపుతున్న ప్రతిష్ఠాత్మక ఏవియన్ గ్రూప్ కు చెందిన దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్, వనస్థలి పురం బ్రాంచ్ లో " క్యూరియాసిటి క్వెస్ట్" పేరుతో సైన్స్ ఫేర్ జరిగింది.ఈ ఈవెంట్ ను స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రంజని సతీష్ గారు ప్రారంభించారు.ఈ ఫేర్ లో 15 వందల మంది విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించారు.వివిధ అంశాలను ఎన్నుకున్న విద్యార్థుల ఎగ్జిబిట్స్ విపరీత ఆసక్తిని రేపాయి.దాదాపు 4 నుండి 5 వేల మందికి పైగా సందర్శకులు వచ్చి ప్రతి విద్యార్థి సృజనను శ్రద్ధగా తిలకించారు.దాదాపు 2300 మంది పైగా విద్యార్థులున్న ఈ స్కూల్ లో 250 పైగా సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు.చదువుతో పాటు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించి తమ పిల్లల్ని తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ ను. అధ్యాపక సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ సైన్స్ ఫేర్ చూడడానికి వివిధ పాఠశాలల విద్యార్థులు, చుట్టు పక్కల నుండి ప్రజలు వచ్చారు.సైన్స్ ఫేర్ ను ప్రారంభించిన ప్రిన్సిపాల్ శ్రీమతి రంజని సతీష్ తో పాటు, ఇంచార్జులు శ్రీమతి రాధారాణి,శ్రీమతి రేఖా నీలిమ, శ్రీమతి సంధ్య మొత్తం కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సైన్స్ ఫేర్ విజయవంతంగా సాగడానికి సహకరించిన సిబ్బందికి, సబ్ స్టాఫ్ కు, బయట నుండి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.








"క్యూరియాసిటి క్వెస్ట్" సైన్స్ ఫేర్ ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీమతి రంజని సతీష్





# నరేందర్ రెడ్డి గెలుపుతో నిరుద్యోగులకు ధీమా.....



**– ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ...**
**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 24**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి గెలిస్తే నిరుద్యోగ పట్టభద్రులకు అండగా ఉంటారని, మానకొండూర్ శాసనసభ్యుడు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు ఎస్వీ గార్డెన్స్ లో పట్టభద్రులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 27న జరగబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తారన్నారు. నరేందర్ రెడ్డి ఉపాధ్యాయుడుగా కొనసాగుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలకు అధిపతిగా ఎదిగారని, తన విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా అనేక మంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంతే కాకుండా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 5వేల మందికి నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చి వారి జీవితాలను చక్కదిద్దారన్నారు. కష్టపడే తత్వం గల నరేందర్ రెడ్డి కష్టం విలువ తెలుసని, నిరుద్యోగుల బాధలను అర్థం చేసుకోగలరన్నారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అండతో పట్టభద్రుల సమస్యలన్నింటిని తీర్చగలుగుతారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా..

**– ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రచారం..**
**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 24**



ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, కోరుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టభద్రల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉంటారని, సమస్యలను సత్వరం పరిష్కరిస్తారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దని, కాంగ్రెస్ పాలనలో పట్టభద్రులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, కత్తి మల్లయ్యగౌడ్, నందగిరి మల్లేశం, కోండ్ర అర్జున్, తాళ్ల కిరణ్, తాళ్ల నరేష్, రొడ్డ అంజయ్య, పిట్టల వెంకన్న, కోండ్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో ఘనంగా దుద్దిళ్ళ శ్రీను బాబు జయంతి వేడుకలు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 24.**





శ్రీ కోదండ రామాలయం ఆలయంలో ఈరోజు రామగిరి మండలం యువజన కాంగ్రెస్ మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ భారీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రియ సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు జన్మదిన సందర్భంగా రామగిరి మండలం సెంట్రల్ కాలనీలోని,శ్రీ కోదండ రామాలయం ఆలయంలో అలాగే సాయిబాబా ఆలయంలో దుద్దిల్ల శీను బాబు పేరు మీద అర్చన పూజా కార్యక్రమం నిర్వహించి వారు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు.

## బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన ఆర్టిజన్స్ ఉద్యోగులు..

**– టీవీఏసి జేఏసీ రాష్ట్ర నాయకులు ఊట్ల ప్రభుదాస్..**

**కరపత్రం ప్రతినిధి, కరీంనగర్/వీణవంక, ఫిబ్రవరి 24.**




తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లో ఆర్టిజన్స్ విద్యుత్ ఉద్యోగులు కలిసి, ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలని కోరుతూ,మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కరీంనగర్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇవ్వాలని అడగడం జరిగింది. సోమవారం బిజీ షెడ్యూల్ వారం రోజుల తర్వాత ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ విద్యుత్ ఉద్యోగులు శివ,శ్రీనివాస్,రమేష్, రాజు పాల్గొన్నారు.

# మందిర నిర్మాణానికి విరాళం

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

**– మెట్టుపల్లిలో మార్కండేయ మందిర నిర్మాణం**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణంలో పద్మశాలి కులసంఘం ఆధ్వర్యంలో నూతనంగా మార్కండేయ నిర్మాణం జరుగుతున్నది.
ఈ మందిరం నిర్మాణం కోసం మెట్టుపల్లి పట్టణం తో పాటు వివిధ ప్రదేశాల నుండి దాతలు విరాళాలు అందజేస్తున్నారు.నిన్న సోమవారం రోజు మెట్టుపల్లి చైతన్య నగర్ కు చెందిన అడ్వకేట్ శ్రీ గజెల్లి రాందాస్ వారి శ్రీమతి మాధవి దంపతులు 25 వేల 116 రూపాయలు అలయనిర్మాణ కమిటీ సభ్యుల సమక్షంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ ద్యావనపల్లి రాజారాం గారికి అందజేసారు.
ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజ్, కోశాధికారి బేతు భాస్కర్, సహాయ కార్యదర్శి నడికట్ల



సత్యనారాయణ ,సాంస్కృతిక కార్యదర్శి వాసాల నరేష్, కార్యవర్గ సభ్యులు గురుడు హన్మాండ్లు,దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి చిన్న చిన్నయ్య, రాంపల్లి శ్యామ్ మరియు ఆడెపు రమణ, పసునూరి వివేకానంద్, గాజంగి శ్రీనివాస్, రాంపల్లి పరంధాం, కుడిక్యాల గంగాధర్, గూరూడు రాంప్రసాద్, వంగరి ద్విజేంద్రనాథ్, బేతు దుర్గాప్రసాద్, ద్యావనపల్లి మణి , గుండేటి కన్నయ్య,ద్యావనపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన బిజెపి నేతలు

**రంగారెడ్డి జిల్లా. ఫిబ్రవరి 24. కరపత్రం ప్రతినిధి**

మోడల్ స్కూల్ దేవుడెరుగు ఉన్న స్కూల్ లను పట్టించుకోండి - రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి మాజీ మేయర్ సొంత ఊర్లోనే అధ్వానంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్-1 బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఈరోజు కార్పొరేషన్ లోని బడంగ్ పెట్ బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలను బిజెపి నేతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పాఠశాలలో నిర్మాణం అవుతుందని మన పెద్దలు చెప్తుంటారు.పాఠశాలలో మంచి విద్యను అందిస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారనేది ఒక నమ్మకమని కానీ ఇక్కడ ప్రభుత్వ బడుల్లో సరైన మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు చదువుకోవాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సరైన బాత్రూం వసతులు లేక



విద్యార్థులు బడి అంటేనే భయపడుతున్నారని ఇంతటి దుర్భర పరిస్థితిలో బాలాపూర్ ప్రభుత్వ బడి ఉందని ఇది మాజీ మేయర్ సొంత ఊర్లో ఉన్న ఇప్పటికి పట్టించుకోకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే టీచర్ల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హెడ్మాస్టర్ సైతం తన ఆవేదనను వ్యక్తం చేశారని అన్నారు. వెంటనే బాలాపూర్ ప్రభుత్వ బడి సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని ఆ యొక్క విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, గౌరవ మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రావుల మల్లేష్, జగదీశ్వర్ రాజు, మోర మహేందర్, లాలా సందీప్, కుంటి భాస్కర్, క్యారగారి అరవింద్, స్వీకృత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, గడ్డం మధుతేజ తదితరులు పాల్గొన్నారు

# మేడిపల్లి భూముల ఎంజాయ్మెంట్ సర్వే నీ అడ్డుకున్న గ్రామ రైతులు

**కరపత్రం రామగిరి ప్రతినిధి ఫిబ్రవరి 24**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మేడిపల్లి శివారులోని భూములను ఎంజాయ్మెంట్ సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారులను రత్నాపూర్ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులోని భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి నోటీసులు విడుదల చేసిన విషయం విధితమే. దీని విషయంపై పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం రోజు ఫీల్డ్ మీదికి వచ్చిన రెవెన్యూ అధికారులను గ్రామ రైతులందరూ కలిసి అడ్డుకున్నారు. ఈ సర్వే చేసేందుకు రైతులందరూ నిరాకరించారు ఈ



భూములను ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులతో తన గోడు వెళ్లబుచ్చుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన అధికారులు తమ పై అధికారులతో ఈ విషయంపై చర్చించి అధికారుల సూచన మేరకు అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. అనంతరం రైతులందరూ కలిసి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్లి అసిస్టెంట్ కలెక్టరకి వినతి పత్రం ఇచ్చి ఆర్డిఓ ని కలిసి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కొండు లక్ష్మణ్,మండల శంకర్, భద్రపు కృష్ణమూర్తి,భద్రపు శ్రీనివాస్, బర్ల వెంకన్న, కొవ్వూరి సురేష్, గేల్లు కృష్ణ, మండల శ్రీనివాస్, జక్కుల శివకుమార్, జక్కుల సది,తోట్ల రాయమల్లు, దాసరి నరేష్, ఎరుకలి బక్కయ్య, కొప్పుల కృష్ణకర్, మేడగొండ మహేష్, మధుకర్,బెజ్జల రాజయ్య, కండె గట్టయ్య, శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషికి విద్య బలమైన ఆయుధం

**– తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**
**– కూకట్ పల్లి ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ**
**– మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం**

**" కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి**

విద్య బలమైన ఆయుధమనిఈ ఆయుదాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణదేవ్ వర్మ అన్నారు.సోమవారం కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మ బండ లో అక్షయ విద్య కమ్యూనిటి లెర్నింగ్ అండ్ స్కిల్స్ ట్రైనింగ్ సెంటర్ ను గవర్నరు ప్రారంభించారు.ఈ కమ్యూనిటి హాల్ లో చిన్నారులకు అవసమైన మౌళిక వసతులు ఏర్పాటు చేసారన్నారు.చిన్న చిన్న ప్రైవెటు




ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 1 నుండి 6 వతరగతి చిన్నారులకు ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు ఉచితంగా ఇక్కడ చదువు చెప్పడము ఎంతో హర్షనీయమని గవకర్నర్ అన్నారు.ఈ ప్రాంతంలో ఇంటర్ డిగ్రీ చదువుకునే విద్యార్థులే వీరికి పాఠాలు చేప్పడం ఎంతో



సంతోషకరమైన విషయమన్నారు.ఈ సెంటర్ ను నిర్వహిస్తున్న అక్షయ ఫౌండేషన్ వారికి గవర్నర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం, అక్షయ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.